నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
బుధవారం
13-12-2023
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# వైసీపీలోనే ఉన్నాం



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్ :** గాజువాకకు చెందిన వైసీపీ నేత తిప్పల దేవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ పార్టీ నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో వైసీపీ ప్రాంతీ య సమన్వయకర్త డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి ఇంటికి మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్రెడ్డి వెళ్లి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ.. తాను గాని, నా కుమారులు కానీ ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నమ్మకస్తులుగా ఉంటామ న్నారు, పార్టీకి విధేయులుగా ఉంటామన్నారు. సీఎం జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీ శ్రేయస్సు కోసం కంకణబద్ధులై ఉంటామని చెప్పారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడమే తమకు ముఖ్యం అన్నారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. మా నాన్న ఎమ్మెల్యేగా ఉండగా, తానెందుకు రాజీనామా చేస్తానన్నారు. తాము వైసీపీలో ఉన్నామన్నారు. ఎప్పటికీ ఇదే పార్టీలో ఉంటామన్నారు. ఈ విషయాన్ని చెప్పేందుకే సుబ్బారెడ్డిని కలిశామన్నారు. తాను వ్యక్తిగత పనులపై బయటకి వెళ్లానని తెలిపారు. వెళ్లే ముందు సుబ్బారెడ్డితో కూడా మాట్లాడానన్నారు. తాను వెళ్లిన ప్రాంతంలో ఫోన్ సిగ్నల్స్ లేవని చెప్పారు. అందుకే ఎవరితోనూ కాంటాక్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. తాను మళ్లీ నగరానికి చేరుకునేసరికి తనపై పుకార్లు సృష్టించారన్నారు. పార్టీ నిర్ణయానికి శిరసావహిస్తామన్నారు.

## జగన్ పాలనలో రాష్ట్రంలో చదువుల విప్లవం

**విద్యారంగంలో దేశంలోనే 3వ స్థానం: మంత్రి కారుమూరి**

**సంక్షేమం, అభివృద్ధి కోసం మరోసారి జగన్ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉంది - డిప్యూటీ సీఎం రాజన్నదొర**

**చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నపోటు పథకమే : ఎంపీ నందిగాం సురేశ్**



**చోడవరం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో 3వ విడత సామాజిక సాధికార బస్సు యాత్ర చోడవరం నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య మంగళవారం అపూర్వంగా సాగింది. వేలాది బైక్ లు, వందలాది కార్లతో ర్యాలీ నిర్వహించి వైసీపీ ప్రజాప్రతినిధులకు అఖండ స్వాగతం లభించింది. చోడవరం నియోజకవర్గ పరిధిలోని రోలుగుంటలో జై జగన్ అంటూ హర్షధ్వానాలతో ముందుకు సాగింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. వడ్డాది జంక్షన్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, పౌర సరఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్, ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, ఎంపీలు నందిగాం సురేశ్, భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ , ఉమాశంకర్ గణేశ్, అదీప్ రాజుతో పాటుగా ఎమ్మెల్సీ వరుద కల్యాణీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డాది జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం

## 3నెలలు ఆగండి

# మన ప్రభుత్వం వస్తుంది

- ప్రతి అక్కచెల్లెమ్మల బాగోగులు మన ప్రభుత్వం తీసుకుంటుంది
- యువగళంలో మహిళలతో జరిగిన సభలో పాల్గొన్న అనిత
- చిన్నదొడ్డిగల్లు కేంద్రం వద్ద మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్




**నక్కపల్లి, డిసెంబర్12, మేజర్‌న్యూస్:** యువగళం పాదయాత్ర లో భాగంగా మహిళతో జగన్ మహిళల స్వయం ఉపాధి కోసం ఎటువంటి సాయం అందించడం లేదనీ నారా లోకేష అన్నారు. పలువురు నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.మహిళలకు జగన్ హయాంలో భద్రత లేదు. దిశా ఉంది అని చెబుతున్నా మాకు ఎటువంటి రక్షణ లేదు.విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు విపరీతంగా పెంచేసి బ్రతకలేని పరిస్థితి తెచ్చారన్నారు.జగన్ ప్రభుత్వం చంద్రన్న భీమా రద్దు చేసింది. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే కుటుంబానికి ఎటువంటి సాయం అందడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.అనేక నిబంధనలు పెట్టి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని జగన్ నిర్వీర్యం చేసాడు. ఫీజులు కట్టకపోతే మార్కు లిస్టులు ఇవ్వమని కాలేజ్ యాజమాన్యం అంటుంది.జాబ్ క్యాలెండర్ ఇస్తానని సాక్షి క్యాలెండర్ ఇస్తున్నాడు జగన్.ఉచితంగా ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి జగన్ మమ్మలని మోసం చేసాడు. మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మాకు ఇళ్లు కేటాయించాలన్నారు.నియోజకవర్గం లో తాగునీటి సమస్య ఉన్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ పలువురు మహీళలు ఆవేదన చెందారు.సభ లో నారా లోకేష్ తో తన ఆవేదన వ్యక్తం చేసిన నర్సీపట్నం నియోజకవర్గం తామర గ్రామానికి చెందిన పెద్దపల్లి లక్ష్మిని గ్రామంలో వైసిపి నాయకులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ గుద్ది తన కుమారుడు 25 ఏళ్ల సాయి చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేసిన పెద్దపల్లి లక్ష్మి అది యాక్సిడెంట్ కాదు,కరెంట్ షాక్ తో చనిపోయాడు అని రిపోర్టులు మార్చారు.కనీసం కుటుంబానికి నాయ్యం చెయ్యలేదు. రూ.25 వేలు ఇస్తాం. నోరు ఎత్తకండి అని వైసిపి నేతలు బెదిరించారు. నా కుమార్తె కు పెళ్లి చెయ్యడానికి ఇబ్బంది పడుతున్నా ను అంటూ కన్నీరు పెట్టిన ఆ తల్లి లక్ష్మి ఆవేదన విని స్పందించిన లోకేష్, లక్ష్మి కుటుంబానికి రూ.2 లక్షల ఆర్ధిక సాయం అందిస్తాం అని హామీ ఇచ్చిన లోకేష్.లోకేష్ మాట్లాడుతూ మహిళలు లేనిది లోకం లేదు.భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలు,మహిళలు సంతోషంగా ఉంటే ఇళ్లు, రాష్ట్రం బాగుంటుంది,మహిళలకు ఆస్తి లో సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్అనీ,మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చెయ్యడానికి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసింది చంద్రబాబు అన్నారు.దీపం పథకం ద్వారా లక్షలాది గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది చంద్రబాబు,పసుపు - కుంకుమ ఇచ్చింది చంద్రబాబు,మాయ హామీలు ఇచ్చి జగన్ మహిళల్ని మోసం చేసాడనీ లోకేష్ విమర్శ చేశారుమద్యపాన నిషేధం అన్న జగన్ ఇప్పుడు జే బ్రాండ్లు అమ్మి మహిళల పసుపు - కుంకుమ చెరిపేస్తున్నాడనీ,అమ్మ ఒడి ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ అన్నాడు ఇచ్చాడా?45 ఏళ్లు నిండిన బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు ఇచ్చాడా?జగన్ కి బల్ల పైన ఒక బటన్ బల్ల కింద ఒక బటన్ ఉంటుందనీ వెద్దేవా చేసారు.విద్యుత్ ఛార్జీలు 9 సార్లు పెంచేశాడు, ఆర్టీసి ఛార్జీలు 3 సార్లు పెంచేశాడు, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ బాదుడే బాదుడు,అన్న క్యాంటీన్, పెళ్లి కానుక, చంద్రన్న భీమా ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు జగన్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసి రికార్డుల్లోకి ఎక్కాడు జగన్ మిగతా 2లో



## సీఎం జగన్ తోటే చిగురిస్తున్న ఉద్దాన ప్రజల జీవితాలు




**వజ్రపు కొత్తూరు, డిసెంబర్12, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎన్నో ప్రభుత్వాలు ఎన్నో దశాబ్దాలుగా పాలిస్తూ వస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వము ఉద్దాన ప్రజల కష్టనష్టాలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు కానీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఉద్దానం ప్రజలు కాలినడకన ఏ ప్రజలకైతే తన వాగ్దానం ఇచ్చారు తాను సీఎం అయిన వెంటనే ఉద్దన ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి అని చెప్పక తప్పదు ఎందుకంటే ఈ ప్రాంతంలో కనీసం మౌలిక సదుపాయాల కరువైనప్పటికీ నోచుకోక దుర్భర జీవితాలను దుర్భక్షంగా జీవించుకుంటూ రావడమే కాకుండా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మరణం మృదంగం ఈ ప్రాంతం మారిందని చెప్పుకునే వచ్చు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పలాస నియోజకవర్గంలోని పలాస కాశీబుగ్గ జంట పట్నాలలో పాత జాతీయ రహదారికి దగ్గరలో కిడ్నీ రీఛార్జ్ అండ్ 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక పాడి పరిశ్రమ శాఖమరియు మత్య శాఖ మంత్రి అయినా డాక్టర్ శ్రీధర్ అప్పలరాజు సమక్షంలో ఆస్పత్రి నిర్మించడం జరిగింది అంతేకాకుండా ఈ నియోజకవర్గానికి చాలా దూరంలో ఉన్నటువంటి హిరమండలం దగ్గర రిజర్వాయర్ నిర్మించి ఇక్కడి నుండి ఉద్దానం దాహం తీర్చడానికి మంచినీటి ప్రాజెక్టును ఈ ప్రజలకి అంకితం చేస్తున్నారు ఈ సందర్భంలో ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలలో పెన్షన్ పెన్షన్ పథకం.. వృద్ధులకు వృద్ధాప్య ఫంక్షను ఒక కొడుకుగా నేనున్నానని వితంతువులకు వితంతు ఫంక్షన్ ఒక అన్నగా నేనున్నానని వికలాంగులకు వికలాంగుల పెన్షన్ ఒక బాటసారిగా నేనున్నానని అన్నింటికీ మించి తనదైన శైలిలో ఒంటరి మహిళ పెన్షన్ పథకం ప్రత్యేక పథకం పెట్టడం చాలా ముఖ్యమని చెప్పక తప్పదు. విద్యాపతకాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలలో ఒక నూతన మెనూ తెచ్చి పౌష్టికాహారం అందించడమే కాకుండా నేడు నాడు పథకం కింద పాఠశాలలో ఉన్నటువంటి మరుగుదొడ్లు నూతన భవనాలు తరగతి నిర్మించి విద్యార్థులకు ఉత్తేజ పరిచారు అలాగే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్న విద్య వంతులను ఇంజనీర్ విద్యార్థులుగా తీర్చిదిద్దారు ఈ సందర్భంలోనే వాళ్లకి విద్యావి విద్యా దీవెన ఎన్నో మరెన్నో సంక్షేమ పథకాలు పెట్టి విద్యా విధానంలో ఒక సరికొత్త నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు అది సీఎం జగన్కే పాలనలోనే. అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఎంతోమంది వైద్యమ అందక నారా ఖయాతన చెందుతున్నటువంటి ఈ ప్రాంత ప్రజలకు ఆదుకొని వైయస్సార్ ఆరోగ్య పథకం తెచ్చి ఎంతోమంది గుండె జబ్బు వ్యాధులను మరికొన్ని 200 రకాల రోగులకు వైద్యం అందించే ఘనత మన సీఎం కే దక్కుతుందని చెప్పక తప్పదు అంతేకాకుండా ఈ ప్రాంతం కి దగ్గర్లో ఉన్నటువంటి అక్కల గడ్డ వంతెన నిర్మించడంలో ఈ ప్రాంత ప్రజలు ఎన్ని ఉద్యమాలు చేపట్టినప్పటికీ గత ప్రభుత్వాలు విస్మరించాయి కానీ మంత్రి మిగతా 2లో

### పశ్చిమలో 11 నుంచి క్రికెట్ సంబరాలు

## క్రీడాకారులకు శుభవార్త

**క్రికెట్ లీగ్‌లకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించిన ఆడారి ఆనంద్ కుమార్**




**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గంలో విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్‌ను నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మర్రిపాలెం వుడా లేఔట్ లోని పార్టీ కార్యాలయంలో క్రికెట్ లీగ్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 21న ప్రారంభమయ్యే ఈ లీగ్ మ్యాచ్ లు జనవరి 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మ్యాచ్ లు అన్ని మిగతా 2లో

## శతశాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

**ఎమ్మెల్యే జోగారావు**




**పార్వతీపురంరూరల్, డిసెంబర్ 12 మేజర్‌న్యూస్:** లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందాలని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. స్థానిక గిరిజన భవనంలో గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు దిశా నిర్దేశం మంగళవారం అయినా చేశాం. రిఫ్రెషర్ ట్రైనింగ్ కోర్స్ కార్యక్రమంలో జోగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుల, మత వర్గ వర్ణ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ సాయం అందించాలన్నదే ప్రధాన మిగతా 2లో



వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కమిటీ ఉపాధ్యక్షుడిగా

**కొండా రాజీవ్‌గాంధీ**

వివరాలు 6 పేజీల్లో

## బాలినేని మామకు వేల కోట్ల బల్లికురువ గ్రానైట్ కొండ ధారాదత్తం...

**తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలి**

**జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్**




6లో

## మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్**



**విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నేటి నుండి జనవరి 11వ తేదీ వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్లు జాయింట్ కలెక్టర్ మరియు సమన్వయ కమిటీ చైర్మన్ కె.యస్. విశ్వనాథన్ సంబంధిత అధికారులకు తెలిపారు. మాసోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా గత ఉత్సవాల కంటే మెరుగైన వసతులు ఉండాలని సూచించారు. మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం కనక మహాలక్ష్మి దేవస్థానం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు ప్రముఖులు, సాధారణ భక్తులు, దివ్యంగులు తదితరులు హాజరయ్యే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు, ఇప్పటికే మిగతా 2లో

## గ్రామ స్వరాజ్యస్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి

**డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**



**విజయనగరంబ్యూరో, డిసెంబర్ 12,మేజర్‌న్యూస్:** గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు.మంగళవారం చెల్లూరులోని రైతు భరోసా కేంద్రాన్ని, సచివాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక విధాల కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే వెల్ నెస్ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. 70 లక్షల రూపాయలతో ఈరోజు నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. చెల్లూరు గ్రామంలో ప్రజా అవసరాలను అనేకం తీర్చామని చెప్పారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా ప్రజల మిగతా 2లో

## దేదీప్యమానంగా అనంత పద్మనాభుడి కొండ



**మెట్ల కోటి దీపోత్సవం**

**అనంతుని నామంతో మార్మోగిన పద్మనాభం**

**ఆకాశాన్ని అంటిన అనంతుని దీప కాంతులు**

**జనసంద్రంగా మారిన పద్మనాభం**

**పద్మనాభం,డిసెంబర్12, మేజర్‌న్యూస్:** పద్మనాభ పుణ్యక్షేత్రంలో వేంచేసి యున్న అనంత పద్మనాభస్వామి కొండ మెట్ల కోటి దీపోత్సవంను మంగళవారం భక్తులు దేదీప్యమానంగా నిర్వహించారు. ఈ కార్తీక దీప కాంతులు ఆకాశంలో కాంతిలీ నాయి. అయితే మిగతా 2లో



# మన ప్రభుత్వం వస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.పాదయాత్ర లో మహిళలు పడుతున్న కష్టాన్ని నేను చూసాను. మీ కన్నీళ్లు తీర్చే బాధ్యత నాది అన్నారు.తల్లికి, చెల్లి కి న్యాయం చెయ్యని వాడు రాష్ట్రంలో మహిళలకు న్యాయం చేస్తాడా?నా తల్లిని, భార్యని వైసిపి వాళ్లు అవమానించారు. వాళ్ళని కూడా అరెస్ట్ చేస్తాం అని బెదిరించారనీ తెలిపారు.మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోల్, డీజిల్ ధరలు మొదలుకొని అన్ని పన్నులు తగ్గిస్తాం.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.మహిళల్ని గౌరవించడం , వారి విలువ తెలిసేలా చిన్న నాటి నుండే పాఠ్యాంశాలు ప్రవేశపెడతమనీ,జగన్ వి మాయ మాటలు...అసలు దిశ చట్టమే లేదన్నారు వైసిపి నాయకులే మహిళల్ని అవమానపరుస్తూ మాట్లాడితే ఇక బయట రక్షణ ఎలా ఉంటుందన్నారు.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చంద్రన్న భీమా 5 లక్షలతో ప్రారంభించి క్రమంగా రూ.10 లక్షలకు పెంచుతాం.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనీ సభలో హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన మొదటి 100 రోజుల్లో టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు కేటాయిస్తాం.నేను పంచాయతీ రాజ్ మంత్రి గా ఉన్నప్పుడు పాయకరావుపేట తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.180 కోట్లు కేటాయించి పనులు మొదలు పెట్టామనీ, వైసిపి ప్రభుత్వం ఆ పనులు ఆపేసిందన్నారు.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత త్రాగు నీరు అందిస్తామనీ అన్నారు.మూడు నెలలు ఓపిక పెట్టండి,మీబాగోగులు చూసుకుంటాము.ఆయన వెంట పాయకరావుపేట నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత తో పాటు పలువురు మహిళలు ఉన్నారు

## సీఎం జగన్ తోటే చిగురిస్తున్న ఉద్దాన ప్రజల జీవితాలు

(మొదటి పేజీ తరువాయి)

సీదిరా అప్పలరాజు పట్టు పట్టి వజ్ర కొత్తూరు టు వజ్ర కొత్తూరు డబల్ రోడ్డు సాధించారు అంతేకాకుండా ఈ ప్రాంతంలో మరెన్నో సంక్షేమ పథకాలు పెట్టి ఆకులు రావాల్సిన చెట్టును మళ్ళీ ఒక కొత్త చిగురుస్తున్న ఈ ప్రాంత ప్రజలకు ఒక ధైర్యాన్ని ఇచ్చినటువంటి ఘనత మంత్రి అప్పలరాజు అని చెప్పక తప్పదు అంతేకాకుండా అక్కుపల్లిలో నిత్యము 24 గంటలు వైద్యశాల అందించడానికి ఒక నూతన భవనాన్నినిర్మించారు ఇంకా ఎన్నో ఎన్నో ఈ ప్రాంత ప్రజలకు వరాలను అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి గురువారం ఈ ప్రాంత ప్రజలను ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు ఈ సభను అత్యంత ఎక్కువ మందితో జయప్రదం చేయాలని ఇక్కడ ప్రజలు గుసగుసలు ఆడుతూ ఒకరినొకరు చెప్పుకుంటున్నారు.

# క్రీడాకారులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

టెన్నిస్ బాల్‌తో నిర్వహిస్తున్నామన్నారు. నియోజవర్గ పరిధిలోని జింక్ గ్రౌండ్ , షిప్ యార్డ్ గ్రౌండ్ , చంద్ర నగర్ గ్రౌండ్స్ లో అన్ని మ్యాచ్ లు జరుగుతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 16 ఏళ్లు వయస్సు పైబడిన యువకులు మాత్రమే ఈ మ్యాచ్ లకు అర్హులన్నారు. నియోజకవర్గంలో ప్రతి వార్డు నుంచి 4 టీములను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ లీగ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పశ్చిమ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అప్లికేషన్స్ కొరకు వార్డ్ కార్పొరేటర్ లేదా వార్డు ఇంచార్జ్ ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మల్రిపాలెం ఉడా లేఔట్ ...పారిశ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెంలోని పార్టీ కార్యాలయాల్లో తమ టీం పేర్లను డిసెంబర్ 16వ తేదీ లోపు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్ నకు సంబంధించి మరింత సమాచారం కొరకు ఫోన్ నంబర్లు : 90008 18467, 90009 38467 సంప్రదించగలరని తెలియజేశారు . విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న క్రికెట్ క్రీడాకారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వం సలహాదారు( స్కిల్ డెవలప్మెంట్) మిలీనియం శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, ముర్రె వాణి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్లు ,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా కో కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యస్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాలకే సంక్షేమ పథకాలను, నిధులను అందజేస్తూ పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. నవరత్నాల రూపంలో ఇచ్చిన వాగ్దానాలు అన్ని శతశాతం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఒకటో తేదీ కల్లా వృద్ధాప్య పింఛన్లు వృద్ధులకు అందిస్తూ వారికి బాసటగా వైసీపీ ప్రభుత్వం నిలిచిందన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఘనత తమదేనని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. గత ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెలదీసిందని అయితే జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నిలబెడుతూ మాట తప్పని నేతగా దేశంలోనే చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జడ్పిటిసి కెల్లా శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ శశి భార్గవి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాథ్, అప్పల కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శతశాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుచేసినట్లు చెప్పారు. దేవాలయానికి విచ్చేసే భక్తుల కొరకు తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ తదితర సదుపాయాలపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షించిన జెసి పలు సూచనలు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాత్కాలిక పోలీస్ ఠాణా, బందోబస్తును, మహిళా పోలీసులను కూడా ఉంచిన్నట్లు పోలీస్ అధికారులు జెసికి వివరించారు. ఆలయ పరిసరాలతో పాటు వీధులలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, పారిశుధ్య పనులు గావించేందుకు అవసరమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయడం జరిగిందని జివిఎంసి అధికారులు తెలిపారు. అలాగే ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా, భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లను ( మొబైల్ టాయిలెట్స్ ) అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటుచేసి, వాటిని ఎప్పటికపుడు శుభ్రపరచనున్నట్లు చెప్పారు. మాంసం, మద్యం విక్రయాలు లేకుండా చూస్తున్నట్లు జి.వి.ఎం.సి అధికారులు జెసికి వివరించారు. దేవాలయం వద్ద నీటితో కూడిన అగ్నిమాపక శకటంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో నిప్పు ఆర్పే యంత్రాలను సిద్ధం చేస్తున్నామని, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా అగ్నిమాపక శాఖాధికారి తెలిపారు. నిరంతరం తాగునీరు,విద్యుత్తు కొనసాగేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జెసి ఆదేశించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు ఆర్.టి.సి ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేస్తున్నట్లు, ప్రత్యేక దినాలైన గురువారాల్లో ఉదయం 06.00గం. ల నుండి రాత్రి 11.00గం.ల వరకు ప్రత్యేక బస్సులు నడపుతున్నట్లు ఆర్.టి.సి అధికారులు తెలిపారు.ప్రథమ చికిత్స కౌంటర్లు మందులతో సహా ఉదయం 06.00గం.ల నుండి రాత్రి 11.00గం ల వరకు వైద్య శిబిరాలను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో మత్తు పానియాల విక్రయాలు, వినియోగం లేకుండా సంచార బృందాలను ఏర్పాటుచేసి, ప్రత్యేక నిఘా గస్తీని ఏర్పాటుచేయాలని అబ్కారి శాఖాధికారులను కోరారు.దేవాలయం పరిసరాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదించామని, ముఖ్యమైన గురువారాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు ఆలయ ఉప కమీషనర్ తెలిపారు. నెల రోజులు విశిష్ట, ప్రత్యేక, ఉచిత దర్శనాల కొరకు తగిన ఏర్పాట్లతో పాటు షామియానాలు, విద్యుత్ అలంకరణ ఏర్పాట్లుచేసునట్లు చెప్పారుఈ సమావేశంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, ఆలయం సహాయ కమీషనర్ మరియు కార్య నిర్వహణాధికారి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, జి.వి.ఎం.సి అదనపు కమీషనర్ వై.శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు సభ్యులు, పోలీస్, జివిఎంసి, రెవెన్యూ, దేవాదాయ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.లక్ష్యంగా చేసుకుని నేడు రాష్ట్రంలో గొప్ప సుపరిపాలనను కొనసాగించడం జరుగుతుందని, కావున ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ తప్పక పని చేసి అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ సహాయపడేలా సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు అంతా ఒక బృందంలా పని చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు .అలానే డిజిటల్ అసిస్టెంట్ లు ఫేస్ ఆఫ్ ది సచివాలయం అని మీరు అంతా కూడా చక్కగా పని చేసి అందరినీ సమన్వయం చేసుకుని ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏ ఎం సి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథ రావు, బంకూరు రవి కుమార్, సర్పంచ్ బంగారమ్మ, , ఎంపిడిఓ షేక్ మహమ్మద్ అకీబ్ జావేద్, కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేదీప్యమానంగా అనంత పద్మనాభుడి కొండ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం వేకువ జాము నుండి భక్తులు అనంతుని కొండ మెట్లకు పసుపు,కుంకమ బొట్లు పెడుతూ కొండ ను అధిరోహించారు. దీంతో ఆలయ ఆధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు ఆశ్చర్యం చెందారు. కార్తీకమాస దీపానికి పుణ్యఫలం ఉందని కార్తీకపురాణం చెప్పడంతో ను, అలాగే పద్మనాభ పుణ్యక్షేత్రంలో శైవ, వైష్ణాలయాలు ఒకే దగ్గర ఉండడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు రావడంతో పద్మనాభం గ్రామం జనసంద్రంగా మారింది. అనంతుని నామంతో పద్మనాభం పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఈ సందర్భంగా అనంతుని కొండదిగువన ఉన్న కుంతీ మాధవస్వామి ఆలయంలో స్వామి వారికి భక్తులు విశేష పూజలు చేసారు. శివ, వైష్ణవ ఆలయాలలో భక్తులు బారులు తీరుతారు. కొండపైకి చేరుకున్న భక్తులకు మద్దిగ్రామానికి

చెందిన కనకల రాము ఉచిత ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయ అధికారులు భక్తులకు మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎంపీపీ. కె. రాంబాబు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించారు. అయితే పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం సాయంత్రం మూడున్న గంటలకు శ్రీదేవీ, భూదేవి సమేతడైన అనంత పద్మనాభస్వామిని కుంతీ మాధవస్వామి ఆలయం నుండి గరుడ వాహనంపై పలు సాంస్కృతిక కార్యక్రమాలతో తీసుకుని వెళ్ళి అనంతుని కొండ మొదటి పావంచా వద్ద పచ్చని పందిరిలో ఏర్పాటు చేసిన వేదికపై వేంచేయించారు. అక్కడ వంశ పారంపర్య ధర్మకర్త పూసపాటి అశోక గజపతి రాజు పేరు అర్చకులు మొదటి పూజను చేసారు. అనంతరం భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు,ఎంపీపీ కె.రాంబాబు,ఈ.ఒ.నానాజీబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు భీమిలి ఎంపీపీ వాసురాజు దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమూహర్తం ప్రకారం సాయంత్రం ఐదున్నర గంటలకు శిఖరంపై ఉన్న అనంతుని ఆలయంలో జేగంట మ్రోగిన వెంటనే తొలి దీపంను ఎమ్మెల్యే అవంతి స్వామి వారి పాదాలు వద్ద వెలిగించి దీపోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం నుండి మెట్లపై వేచి చూస్తున్న భక్తులు ఒక్కసారిగా స్వామి వారి నామాన్ని నామస్మరణం చేస్తూ దీపాలను వెలిగించారు. ఈ దీపకాంతులకు బాణాసంచా కాంతులు తోడై ఆకాశాన్ని అంటాయి. ఈ కార్తీక దీపకాంతుల వల్ల ప్రజలలో ఆధ్యాత్మిక పరిడివిల్లింది. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రంలో చదువుల విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

పీడిక రాజన్నదొర మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. మళ్లీ జగన్ రావాలి.. సీఎం జగన్ నే కావాలి అంటూ సభలో ఆయన నినదించారు. సమరానికి సైనికులై ...అన్నలారా... అమ్మలారా.. ముందుకు రండి. వైఎస్సార్ జెండాను ఎగురవేయండి... అంటూ రాజన్నదొర సభా వేదికపై పాటను ఆలపించి ఉత్సాహపరిచారు. పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా సంక్షేమ పథకాలను అందించాలని సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టగానే కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని, అదే బాబు సీఎం కాగానే జన్మభూమి కమిటీలు వేసి వారు చెప్పిన వారికే అందించాలని ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. ఎంపీ నందిగామ సురేశ్ మాట్లాడుతూ, 40 ఏళ్లకు పైబడి రాజకీయానుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీలను అవమానపరచగా, జగన్ అధికారం చేపట్టిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక సాధికారతను సాధించి చూపారని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం తగ్గిందంటే కారణం జగన్ తాను చేసిన పాదయాత్రలో ప్రజా సమస్యల పట్ల ఆవేదనతో తీసుకున్న చర్యలేనని గుర్తు చేసారు. చంద్రబాబుకు తాత్కాలికంగా బెయిల్ వచ్చింది కానీ, చేసిన తప్పులకు ఏదోనాడు శిక్ష లు తప్పవని న్యాయస్థానాలు పేర్కొంటున్నాయని వివరించారు. రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉందో, నాలుగున్నరేళ్ల కాలంలో సీఎం జగన్ పాలనలో ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాబు హయాంలో వ్యవసాయం రంగం మైనస్ గ్రోత్ లో పడిపోగా, ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత 5.56 శాతంతో వ్యవసాయ రంగం పురోగమించిందని కేంద్ర ప్రభుత్వం విరించిందన్నారు. బాబు హయాంలో వ్యవసాయ రంగం 16వ స్థానంలో ఉంటే, వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం 4వ ర్యాంక్ ను జాతీయ స్థాయిలో



కైవశం చేసుకుందని వెల్లడించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో చోడవరంలో వార్ వన్ సైడ్ అని సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన జనసందోహాన్ని చూస్తే అర్థమవుతోందన్నారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఆదర్శవంతమైన శక్తిగా ఆవిర్భవించి, రాష్ట్రాన్ని జనరంజకంగా సీటఎం జగన్ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ను మించిన నాయకుడు దేశంలోనే లేడని, సచివాలయాలు, వాలంటీరు వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన మొనగాడు జగన్ అని పేర్కొన్నారు. చెరకు రైతులకు చంద్రబాబు సున్నం రాస్తే , జగన్ రూ. 80 కోట్ల కేటాయించి రైతాంగ సమస్యను పరిష్కరించారని గుర్తు చేసారు. రూ. 32 కోట్లతో నియోజకవర్గంలో పలు కీలక ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు నిర్మాణం చేసారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న పథకాలుపై వాలంటీర్లు ఇంటింటి ప్రచారం చేయాలి

## మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు.

**పద్మనాభం, డిసెంబర్ 12, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి అమలు చేసిన పలు రకాల సంక్షేమ పథకాలపై ఇంటింట ప్రచారం చేయాలని మండల వైసీపీ అధ్యక్షుడు, కోరాడ గ్రామ సర్పంచ్ కె.లక్ష్మణరావు వాలంటీర్లను ఆదేశించారు. గ్రామంలో మంగళవారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంను నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఆయన పార్టీ జెండాను ఎగుర వేసారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన గ్రామాభివృద్ధికి వెచ్చించిన బోర్డును జిల్లా పరిషత్ వైస్.చైర్మన్ సుంకర గిరిబాబు అవిష్కరించారు. అనంతరం లక్ష్మణరావు మాట్లాడుతూ అందరికీ అన్ని విధాల గా మేలు చేసిన జగన్ రానున్న రోజులలో సి.ఎం.గా ఉండాలా లేదా అని రసీదు పుస్తకాలలో నింపాలని ఆయన అన్నారు.అలాగే గత సి.ఎం. చంద్రబాబునాయుడు గత హామీలను నెరవేర్చని విషయాన్ని కూడా



ప్రజలకు నచ్చజెప్పాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు అన్నారు. పది రోజులలో ఉంటింట కార్యక్రమంను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామకృష్ణ, ఆనంద్, తాతినాయుడు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు అంశాలపై సమీక్షించిన - కె.కె రాజు



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలో పలు అంశాలపై మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కార్పొరేటలు,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సమీక్ష సమావే శం నిర్వహించారు.ఈ సమావేశంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం, రహదారి విస్తరణ పనులు,కమ్యూనిటీ హాల్స్, కొండవాలు ప్రాం తాల్లో రిటైనింగ్ వాల్స్, మెట్లు, డ్రైన్లు మరియు నియోజక వర్గం లో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కె.వి. యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, షేఖ్ జుబేర్, కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు మండల కన్వీనర్ బులుసు జగదీశ్, డైరెక్టర్లు పైడి శ్రీను, పాండవ శ్రీను, మధు, సీనియర్ నాయకులు చిరంజీవి, బలిరెడ్డి గోవింద్, సానబోయిన సురేష్,కర్రి రామరెడ్డి, జక్కంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చాపర మన్నా చర్చలో పాస్టర్స్ కుటుంబాల ఐక్య క్రిస్మస్ వేడుకలు



**మెళియాపుట్టి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలోని చాపర మన్నా చర్చ లో పాస్టర్స్ కుటుంబాల ఐక్య క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ క్రిస్టియన్ సెల్ సెక్రెటరీ డి బోసు బాబు జిల్లా పాస్టర్స్ అధ్యక్షులు కృపానందం పాల్గొని పలు సందేశాలు చేశారు. అలాగే ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 32 మంది పాస్టర్స్ కుటుంబాలకు సఫారీ డ్రెస్సు, చీరలు పంచారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఎంవి జోసఫ్, సుక్కు, చంద్రపాల్, జానూ, కృపా దానం, విచిత్ర, పడాల శ్రీను పాల్గొన్నారు.

## నాడు నేడు అభివృద్ధి పనులను పరిశీలించిన అధికార పార్టీ నాయకులు



**రావికమతం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** మండలంలో 54 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న కొత్తకోట హై స్కూల్ భవనాలను వైఎస్ఆర్సిపి సాధికారత బస్సు యాత్ర లో పాల్గొన్న నాయకులు పరిశీలించారు. సందర్భంగా ఆవరణలో నిర్మించిన దేశ నాయకుల విగ్రహాలకు పూలమాలలు అలంకరించి అంజలి ఘటించారు విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల సౌకర్యంగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు గదుల అవసరమని ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేయాలని విద్యార్థులు కోరారు ఈ రెండు అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటామని జడ్పీ చైర్మన్ సుభద్ర చొరవ తీసుకోవాలని వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర కన్వీనర్ వై వి సుబ్బారెడ్డి సూచించారు.

## అన్ని వ్యాధుల నివారణకు మందు నవ్వు

విశాఖపట్నం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్ :పముఖ రచయిత డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన "స్వచ్ఛమైన నవ్వు" పుస్తకాన్ని ప్రముఖ అవార్డు-విజేత సినీ నటుడు, రచయిత ఎల్‌బి శ్రీరామ్ ఆవిష్కరించారు. మంగళవారం సిరిపురంలోని ఆల్ ఇండియా రేడియోలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "స్వచ్ఛమైన నవ్వు" అనేది విశిష్ట సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ మరియు లాఫ్టర్ యోగా యొక్క ప్రమోటర్ అయిన డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన, చమత్కారంతో తెలివైన కథనాలను మిళితం చేస్తూ, హాస్యం యొక్క ఆకర్షణీయమైన అన్వేషణగా అభివర్ణించారు. ఈ పుస్తకం పాఠకులను నవ్వుల ప్రపంచంలోకి ఆకర్షణీయమైన ప్రయాణాన్ని వాగ్దానం చేస్తుందన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలోని తేలికైన క్షణాలపై ప్రత్యేకమైన దృక్పథాన్ని ఈ పుస్తకం అందిస్తోందన్నారు. డాక్టర్ చల్లా కృష్ణవీర్ మాట్లాడుతూ తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలో ప్రముఖుడైన ఎల్‌బి శ్రీరామ్, నటన, రచన రెండింటికీ విశేషమైన సేవలందించారన్నారు. ఈ సందర్భంగా తన ఉనికిని చాటుకున్నారని కొనియాడారు. అన్ని వ్యాధులకు నవ్వు మంచి మందు అని అన్నారు. డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ మన జీవితంలో నవ్వు యొక్క ప్రాముఖ్యతను మరియు పుస్తకం వెనుక ఉన్న స్ఫూర్తిని నొక్కిచెప్పిన అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రాం హెడ్ బి.ఆర్.ఎస్.ప్రకాశరావు, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కె.సాంబశివరావు పాల్గొన్నారు."

# అవంతి కళాశాలలో గ్రాఫిక్ షాప్



**తగరపువలస డిసెంబర్ 12 మేజర్‌న్యూస్:**తగరపువలస అవంతి కళాశాలలో మొదటి రోజు ఇంజనీరింగ్ గ్రాఫిక్స్ మీద వర్క్ షాప్అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో మొదటి రోజు వర్క్ షాప్ జరిగినది. ఈ కార్య క్రమానికి మొదటి రోజు ముఖ్య అతిథిగా డా . బి. వి. ర్ గుప్త విచ్చేసి ఇంజనీరింగ్ గ్రాఫిక్స్ యెక్క ప్రాముఖ్యతని తెలియచేశారు. అలాగే ఇంజనీరింగ్ చదువుతున్న ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ డ్రాయింగ్ అనేది నేర్చుకోవాలి అని తెలియచేశారు. విద్యార్థుల అందరూ కూడా డ్రాయింగ్ షీట్స్ మీద ప్రాక్టీస్ సెషన్ లో 300 విద్యార్థులు శిక్షణ చేశారు అని ప్రిన్సిపాల్ డా . బి.మురళికృష్ణ తెలియచేశారు. ఈ కార్య క్రమానికి వివిధ కళాశాల ల నుండి విద్యార్థుల మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డా . ఏ. చంద్ర శేఖర్ , వైస్ ప్రిన్సిపాల్ ఏ.అర్జున్ మరియు విభాగ అధిపతి లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని కన్వీనర్ శ్రీమతి లక్ష్మి శ్రామిక , కో కన్వీనర్ జే. ఆర్. జి. పట్నాయక్ , మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ %+%. రాము, మెకానికల్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఇలాంటి కార్య క్రమాలు మరెన్నో నిర్వహించాలని యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

# పోలిపాడ్యమికి ఏర్పాట్లు పూర్తి

## ఈవో సూర్యనారాయణ వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోట పల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆల యంలో బుధ వారం నిర్వహించ నున్న పోలిపాడ్యమి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి వి వి సూర్య నారాయణ వెల్లడించారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లాడా రు.కార్తీకమాసం అనంతరం ప్రతి సంవత్సరం పవిత్ర నాగావళి నదిఒడ్డున పోలిపా ద్యమి కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమా నికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు మంగళవారం అర్ధరాత్రి నుంచే తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంకు చేరుకుంటారని ఈమేరకు భక్తులు అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.శ్రీవెం కటేశ్వర స్వామి ఆలయం నుం చి నాగావలినది ఒడ్డువరకు విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలిపాడ్యమి కార్యక్రమం కు తరలివచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా ఏర్పాట్లు చేశామని కార్యనిర్వా హణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు.

## ఆంధ్ర బాక్సింగ్ పోటీలు బ్రోచర్ ఆవిష్కరణ



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి నిర్వహిస్తున్న స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పురుషులు మహిళలు,సబ్ జూనియర్స్, జూనియర్, యూత్ అండ్ ఎలైట్, క్రీడలు ఈ నెల 19,20,21 వైఎంసి వద్ద నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రీడాపోటీలకు ముఖ్య అతిథిగా ఈ రోజు విశాఖపట్నం సిరిపురం సర్క్యూట్ హౌస్ లో విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచర్జ్ వై వి సుబ్బారెడ్డి ని ఆహ్వానించడం జరిగినది. అనంతరం వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ సీతం రాజు సుధాకర్ గారు, ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# కలిసి పని చేద్దాం: ఎమ్మెల్యే పిలుపు

**అరకులోయ, డిసెంబర్ 12, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి.పాల్గుణ పిలుపునిచ్చారు. మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సిపి నాయకుడు సమర్డి. రఘునాథ్ తో శాసనసభ్యుడు ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకుడు సమర్డి. రఘునాథ్ నివాస గృహంలో మంగళవారం నిర్వహించిన వైసీపీ శ్రేణుల ప్రత్యేక సమావేశంలో శాసనసభ్యుడు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామన్నారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్షతో, వర్గ విభేదాలను విడనాడి సంఘటితంగా ముందుకు సాగుదామని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లోనూ వైసిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా ఐక్యమత్యంతో పనిచేద్దామని ఆయన కోరారు. తట్టస్టులదరినీ కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని, జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో వివరించి, అవగాహనపరిచి ఓటర్లను ఆకట్టుకునే విధంగా పనిచేద్దామన్నారు. అపోహాలతో పార్టీకి నష్టం కలిగే విధంగా ఎవరు వ్యవహరించ వద్దని, పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను అధినాయకత్వం తప్పకుండా గుర్తిస్తుందన్నారు. పార్టీని నమ్ముకున్న వారిని జగనన్న అందలం ఎక్కించిన విషయాన్ని ఎవరు మరువరాదని ఈ సందర్భంగా శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకులు సమర్డి. రఘునాథ్, శెట్టి.అప్పాలు, పెట్టెలి. శుక్ర, ఎం. బాలు, బి.సింహాచలం, ఎం. గురు, పి. తిరుపతి, బాణావత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

